నమస్తే తెలంగాణ
హైదరాబాద్
హైదరాబాద్- మేడ్చల్
I | హైదరాబాద్, గురువారం 8 మే 2025 | HYDERABAD

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యుడు, మాజీ ఉపసర్పంచ్ పల్లె జంగయ్య గౌడ్ బీఆర్ఎస్‌లో చేరారు . ఆయనకు ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. -బడంగ్‌పేట, మే 7

అక్రమ నిర్మాణం కూల్చివేత

ప్రగతి నగర్‌లోని జీపీఆర్ లే అవుట్, అపురూపకాలనీలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది. -దుండిగల్, మే 7

6 విమానాలు రద్దు

శంషాబాద్‌రూరల్, మే 7 : భారత్– పాకిస్థాన్ దేశాల మధ్య చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రాయానికి రావాల్సిన ఆరు విమానాలను పూర్తిగా రద్దు చేశారు. ఈ మేరకు ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు.

కాచిగూడ రైల్వే స్టేషన్‌లో మాక్ డ్రిల్

మల్లాపూర్‌లో మాక్ డ్రిల్

కలిసికట్టుగా ఎదుర్కొందాం

మోగిన సైరన్.. మాక్ డ్రిల్ సక్సెస్

యుద్ధం వస్తే సిద్ధంగా ఉండేలా రక్షణ చర్యలపై అవగాహన

స్వచ్ఛందంగా పాల్గొని సహకరించిన ప్రజలు

12 విభాగాల సిబ్బందితో నగరంలో మాక్ డ్రిల్

భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నేపథ్యంలో కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు నగరంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. శత్రు దేశం నుంచి అనుకోని పరిస్థితుల్లో దాడులు జరిగినప్పుడు ప్రజలు ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోవాలనే అంశంపై ఈ ప్రక్రియ కొనసాగింది. భద్రతా బలగాలు బుధవారం ఈ మాక్ డ్రిల్‌ను 'ఆపరేషన్ అభ్యాస్' పేరిట చేపట్టాయి. సికింద్రాబాద్, కంచన్‌బాగ్ డీఆర్‌డీవో లిమిట్స్, గోల్కొండ కంటోన్మెంట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ జరిగింది. మారేడ్‌పల్లి ఏఆర్ మనీ అపార్ట్‌మెంట్, కంచన్‌బాగ్‌లోని చంపాపేట రోడ్ ట్విన్ టవర్ అపార్ట్‌మెంట్, మల్లాపూర్‌లోని హైరైజ్డ్, మే ఫ్లవర్ అపార్ట్‌మెంట్‌లో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసు, అగ్నిమాపక, జీహెచ్ఎంసీ, కంటోన్మెంట్ సిబ్బంది, రెవెన్యూ, ఎన్‌సీసీ, వైద్య, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, విద్యుత్, ట్రాన్స్‌పోర్టుతో సహా మొత్తం 12 విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నై గ్రౌండ్‌లో..

సిటీ బ్యూరో/బొల్లారం/సైదాబాద్/మల్లాపూర్, మే 7 (నమస్తే తెలంగాణ):

నగరంలోని నాలుగు ప్రాంతాల్లో సాయంత్రం సరిగ్గా 4 గంటలకు 2 నిమిషాల పాటు సైరన్ మొగింది. పోలీసులు మోహరించి మైక్‌లలో ప్రజలను అప్రమత్తం చేస్తూ ఇండ్లలోకి, అపార్టుమెంట్ల లోకి వెళ్లాలని, బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ ఉండవద్దంటూ అనౌన్స్ చేశారు. వెంటనే వారంతా అపార్టుమెంట్లలోకి, సెల్లార్‌లోకి వెళ్లిపోయారు. కొన్ని నిమిషాల వ్యవధిలోనే బాంబులు, కాల్పుల శబ్దం వినిపించడం.. ఆ ప్రాంతాల్లో ఒక్కసారిగా పొగ కమ్ముకోవడం.. సమీపంలో ఉన్న అగ్నిమాపక యంత్రాలు, అంబులెన్స్‌లు మోహరించడం.. ఫైరింజన్లు పొగ వస్తున్న చోటుకు నీళ్లు చిమ్ముతూ మంటలు అర్పివేయడం వంటివి మాక్ డ్రిల్‌లో నిర్వహించారు.

కాచిగూడ రైల్వే స్టేషన్‌లో..

కాచీగూడ: కాచిగూడ రైల్వే స్టేషన్‌లో రైల్వే సివిల్ డిఫెన్స్ కంట్రోలర్ ఉదయ్ నాథ్ కోట్ల పర్యవేక్షణలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్లాట్ ఫారమ్–1లో వివిధ విభాగాల సిబ్బంది ప్రయాణికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైల్వే ఎస్పీ చందన దీప్తి, డీఎస్పీ జావేద్, రాజ్‌దురై, కేఎల్ఎన్ స్వామి, స్టేషన్ డైరెక్టర్ కే బాలాజీ, సీఐ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

హయత్ నగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో..

హయత్ నగర్: హయత్‌నగర్ బస్టాండ్ ప్రాంగణంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. అధికారులు ప్రయాణికులు, పరిసర ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కే జానకి, ఫైర్ స్టేషన్ అధికారి యాదగిరి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ గట్టు మల్లు, ఇన్‌స్పెక్టర్ నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కండ్లకు కట్టినట్లు..

ఫైర్ ఇంజిన్‌లు, ఎస్డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎన్‌సీసీ బలగాలు చుట్టుముట్టడం.. మెరుపు వేగంతో అపార్ట్‌మెంట్లలోని క్షతగాత్రులను బయటకు తీసుకురావడం.. అప్పటికే సిద్ధంగా ఉన్న అంబులెన్స్‌ల్లోకి వారిని ఎక్కించడం.. పక్కనే అప్పటికే ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి క్షణాల్లో తరలించడం.. మరి కొంత మందికి పోర్టబుల్ ఆక్సిజన్ కిట్ అమర్చి వైద్య శిబిరానికి తీసుకురావడం.. బాంబు పేలుడు వల్ల వచ్చిన పొగ వల్ల ఊపిరాడక స్పృహ తప్పి పడిపోయినవారికి భద్రతా సిబ్బంది సీపీఆర్ చేయడం వంటి ప్రక్రియలను మాక్ డ్రిల్‌లో కండ్లకు కట్టినట్లు నిర్వహించారు.

.మల్లాపూర్‌లో మాక్ డ్రిల్‌లో భాగంగా.

చందానగర్ పీఎస్ పరిధిలో..

చందానగర్: చందానగర్ పీఎస్ పరిధిలో రక్షణ, పోలీసు అధికారులకు ఏవిధంగా సహకరించాలో సూచించారు. అపర్ణ నియో మాల్, లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో మాక్ డ్రిల్ నిర్వహించారు. పోలీసులు, ఆర్పీఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి పరిధిలో..

కేపీహెచ్‌బీ కాలనీ: యుద్ధం వస్తే ప్రజలంతా సంఘటితంగా ఉండాలని కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీ పీఎస్ పరిధిలోని జేఎన్టీయూ చౌరస్తా, మలేషియన్ టౌన్‌షిప్, రామ్ నరేష్ నగర్ కాలనీలో మాక్ డ్రిల్ నిర్వహించారు. పోలీసులు, భద్రతా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

సికింద్రాబాద్ చెన్నై గ్రౌండ్స్‌లో..

అవలాన్ అపార్ట్‌మెంట్‌లో..

విజయ సిందూరం

భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' పేరిట మెరుపు దాడి చేసి ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన నేపథ్యంలో ప్రజలు నగరవ్యాప్తంగా సంబురాలు చేసుకున్నారు. భారత సైనికుల ధీరత్వాన్ని కీర్తించారు.

జేఎన్‌టీయూహెచ్‌లో మిఠాయిలు పంచుకుంటున్న విద్యార్థులు

పోచారంలో సంబురాలు

ముషీరాబాద్ లో ఎమ్మెల్యే మురా గోపాల్ సంబురాలు

మాక్‌డ్రిల్‌లో ఎన్‌సీసీ కేడెట్లు

బొల్లారం: భారత్– పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఎలా స్పందించాలనే అంశంపై నగరవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు ఎన్‌సీసీ డైరెక్టర్ ప్రశాంత్‌కుమార్ తెలిపారు. కేంద్ర ఆదేశాలతో ఎన్‌సీసీ కేడెట్లు మాక్ డ్రిల్ లో పాల్గొంటాయని వెల్లడించారు. -ఎన్‌సీసీ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్

చంపాపేట్‌లో..

మెహిదీపట్నం నానల్ నగర్‌లోని అవలాన్ అపార్ట్‌మెంట్‌లో..

అనుక్షణం అప్రమత్తం

వైద్య ఆరోగ్యశాఖ అలర్ట్

సెలవులు రద్దు.. గాంధీలో ప్రత్యేక ఏర్పాట్లు

అందుబాటులో సుమారు 500 అత్యవసర పడకలు

సిటీబ్యూరో, మే 7 (నమస్తే తెలంగాణ): ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అవసరమైన ముందస్తు చర్యలను చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగానే వైద్య సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా ట్రామా కేర్, ప్లాస్టిక్ సర్జరీ విభాగం, జనరల్ మెడిసిన్ విభాగం, క్రిటికల్ కేర్ విభాగం, ఎస్ఐసీయూ, ఎంఐసీయూ తదితర విభాగాలను అప్రమత్తం చేశారు. ఏవైనా విపత్కర పరిస్థితులు ఎదురైతే సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నగరంలోని ఉస్మానియా, గాంధీ, నిమ్స్ తదితర దవాఖానల్లో ముందస్తు చర్యగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అన్ని దవాఖానల్లో అత్యవసర పడకలు, ఆక్సిజన్, వెంటిలేటర్ పడకలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా గాంధీలో అత్యవసర సేవలు అందించేందుకు సన్నద్ధంగా ఉన్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి వెల్లడించారు. 2016 పడకల సామర్థ్యం గల గాంధీ దవాఖానలో ప్రతి నిత్యం 1600 నుంచి 1700ల వరకు బెడ్ ఆక్యుపేషన్ ఉంటుందని, ఏవైనా విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సుమారు 500 ఆక్సిజన్ బెడ్లు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. వీటితో పాటు 25 పడకల సామర్థ్యం ఉన్న మెడికల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్, 16 పడకల సామర్థ్యం ఉన్న సర్జికల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌ను సైతం అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధం చేసినట్లు ఆమె వెల్లడించారు. ఉస్మానియా దవాఖానలో సైతం అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు దవాఖాన సూపరింటెండెంట్ డా.రాకేశ్ సాహె తెలిపారు. తాము సైతం విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని నిమ్స్ డైరెక్టర్ డా.బీరప్ప తెలిపారు.

ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో..

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, మే 7:పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా మంగళవారం అర్ధరాత్రి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిక్షణా శిబిరాలపై భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్ దాడులపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్పందిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. మానవాళికి నష్టం కలిగించే ఏ ఉన్మాదం, ఉగ్రవాదం వంటి ఏ చర్య అయినా కూకటివేళ్లతో పెకిలించి వేయాలన్నారు.

భారత సైనికులకు అండగా నిలుద్దాం

- కోలేటి దామోదర్

ఉగ్రవాదాన్ని తుద ముట్టించి దేశాన్ని రక్షించుకునేందుకు భారతీయులందరూ ఒకటై పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. భారత సైనికులకు అండగా నిలుద్దామని ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

మల్లాపూర్‌లో..

బల్దియా ఇంజినీర్ల మాయజాలం

చేయని పనులకు బిల్లులు

విజిలెన్స్ విచారణలో 23 ప్రాంతాల్లో అక్రమాలు

కమిషనర్‌కు నివేదిక ఇచ్చిన అధికారులు

ఆర్‌వీ కర్ణన్ నిర్ణయంపై సర్వత్ర ఉత్కంఠ

సిటీబ్యూరో: జీహెచ్ఎంసీలో ఇంజినీరింగ్ మాయజాలం వెలుగులోకి వచ్చింది. చేయని పనులకు చేసినట్లుగా బిల్లులు పెట్టి ఖజానాను గండి కొట్టారు ఇంజినీర్లు. దాదాపు తొమ్మిందేండ్ల కిందట బిల్లులు సైతం ఫైనాన్స్ విభాగానికి వస్తుండడంతో గత కమిషనర్ ఇలంబర్తి అనుమానం వ్యక్తం చేసి ఇంజినీరింగ్ పనులపై విజిలెన్స్ విచారణను ఆదేశించారు. రంగంలోకి దిగిన విజిలెన్స్ విభాగం గడిచిన కొన్ని రోజులుగా విచారణ చేపట్టిన అధికారులు నివేదికను అందజేశారు. 2016 నుంచి 2023 వరకు జరిగిన నిర్వహణ పనులపై విచారణ చేపట్టిన సుమారు 46 పనులపై విజిలెన్స్ విచారణ చేపట్టగా...ఇందులో 23 ప్రాంతాల్లో అక్రమాలు జరిగినట్లు గుర్తించి కమిషనర్ ఇచ్చిన నివేదికలో తేల్చారు. ఇందులో భాగంగానే కమిషనర్ ఆదేశాల మేరకు సీఈ (నిర్వహణ) సహదేవ్ రత్నాకర్ ఎల్బీనగర్, చార్మినార్, ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, సికింద్రాబాద్‌లో జోనల్ సూపరింటెండెంట్ ఇంజనీర్లు, సర్కిల్‌లు కాప్రా, ఉప్పల్, హయత్‌నగర్, చాంద్రాయణగుట్ట, రాజేంద్రనగర్, ఖైరతాబాద్, యూసుఫ్‌గూడ, జూబ్లీహిల్స్, శేరిలింగంపల్లి, చయందానగర్, ఆర్‌సీ పురం, మల్కాజిగిరి , సికింద్రాబాద్, బేగంపేట సర్కిళ్లలో ఈఈలు తమ పనులపై వచ్చిన అభ్యంతరాలను నివేదికను సమర్పించాలని ఈ నెల 3న ఆదేశాలను జారీ చేశారు. ఈ జాబితాలో కూకట్‌పల్లి సర్కిళ్లలో మినహా అంతటా నిర్వహణ పనుల్లో అక్రమాలు జరిగినట్లు తేల్చారు. ఈ నివేదికపై కొత్త కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ ఏ నిర్ణయం తీసుకుంటారన్నది